
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 283 | శనివారం 2 ఆగస్టు 2025 | పేజీలు : 4 | వెల : 3/-





# ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలి

### అదే నా కోరిక

### అన్నదాత సుఖీభవ పథకం నిధులు రైతుల ఖాతాలకు తొలివిడతగా రూ.7 వేలు జమ

### రాజకీయ ముసుగేసుకున్న నేరస్తులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

### ప్రకాశం జిల్లా దర్శిలో అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం ప్రారంభించిన సీఎం చంద్రబాబు

**(అంకుశం, దర్శి, ఆగస్టు 2)**

రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏ పంట వేస్తే లాభాలు వస్తాయన్నది అధ్యయనం చేసి వారికి సూచనలు జారీ చేస్తామని వెల్లడించారు. సూపర్ సిక్స్ లో ప్రధాన హామీ అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా, దర్శి మండలం, వీరాయపాలెంలో ప్రారంభించారు. శనివారం పచ్చని పొలాల్లో రైతుల మధ్య కూర్చుని ఈ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. కర్షక సోదరులతో కలిసి పథకాన్ని ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల ఖాతాల్లో రూ.7 వేలు జమ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రైతులతో కాసేపు ముచ్చటించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో గత ప్రభుత్వానికి...కూటమి ప్రభుత్వానికి గల వ్యత్యాసం ఎంత మేర ఉందో చూడాలని సీఎం అన్నారు. ఎన్నికల్లో చేసిన ప్రకటన మేరకు రైతులకు ఏటా రూ.20,000 వేలు ఇస్తామన్న హామీని నెరవేర్చామన్నారు. ఈ పథకం ద్వారా 3 విడతల్లో రైతులకు ఈ పథకాన్ని వర్తింప చేస్తామని సీఎం స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరింది. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున జమ చేశాం. దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాము. మొదటి విడతలో కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.2,000 చొప్పున రూ.832 కోట్లు ఇస్తోంది. మొదటి విడతలో కేంద్రం-రాష్ట్ర వాటాలు కలిపి ఒక్కో రైతుకు - మిగతా2లో



# నిందితులకు కఠిన శిక్షలో ప్రాసిక్యూషన్ కీలక భూమిక పోషించాలి

### ఎస్సీ, ఎస్టీ బాధితుల హక్కులను పరిరక్షించాలి

### డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ రామకోటేశ్వరరావు




**(అంకుశం, అమరావతి, ఆగస్టు 2):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాసిక్యూషన్ విభాగం ఆధ్వర్యంలో, 2025 జనవరి నుండి జూన్ నెలల వరకూ ఎస్సీ, ఎస్టీ (అణచివేత అరికట్టే) ప్రత్యేక న్యాయస్థానాల్లో పెండింగ్ ఉన్న కేసులపై రాష్ట్రస్థాయిలో సమీక్షా సమావేశం శనివారం డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సంబంధిత పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ బైరా రామకోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి కేసులో బాధితునికి గౌరవనీయమైన న్యాయం కల్పించడం, నిందితుడికి చట్టపరంగా గట్టి శిక్ష విధించడం ద్వారా సమాజానికి స్పష్టమైన హెచ్చరిక ఇవ్వడం ప్రాసిక్యూషన్ విభాగం యొక్క ప్రాధాన్యమైన బాధ్యత అని స్పష్టంగా తెలిపారు. ప్రత్యేక చట్టాల అవగాహన %-% బాధితునికి న్యాయం కోసం ప్రత్యేక చర్యలు ఎస్సీ, ఎస్టీ అణచివేత నిరోధక చట్టం యొక్క భావసారం, మారిన నిబంధనలు గురించి ప్రతి ప్రత్యేక ప్రాసిక్యూటర్‌కు పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. 2015 కాలంలో చట్టానికి చేసిన సవరణల, 2018, భారతీయ న్యాయ సురక్ష సంహిత 2023 ప్రకారం బాధితుని హక్కుల పరిరక్షణలో ప్రాసిక్యూషన్ పాత్ర మరింత పెరిగిందని గుర్తు చేశారు. ప్రాసిక్యూటర్లు పోలీసులతో సమన్వయంగా పని చేసి, సాక్షుల్ని ధైర్యంగా - మిగతా2లో

### దేశ ప్రగతికి, పురోగతికి సంబంధించిన

# కార్యక్రమానికి ఏపీ వేదికైంది



- ఆనాడు వాజ్‌పేయీ ముందుచూపుతో స్వర్ణచతుర్భుజి రహదారులు తెచ్చారు
- ఆయన వేసిన రోడ్ల వల్లే దేశం ఎంతో అభివృద్ధి చెందింది
- ఎన్డీయే వచ్చాక దేశంలో కీలకమైన ప్రాజెక్టులు చేపట్టింది
- ఇవాళ హైవేల నిర్మాణ వేగం మూడురెట్లు పెరిగింది
- అడవితల్లి బాట పేరుతో గిరిజన ప్రాంతాల్లోనూ రోడ్లను నిర్మిస్తున్నారు.
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**అమరావతి**

ఒక దేశ ప్రగతికి చిహ్నాలు రోడ్లు, రవాణా మార్గాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆనాడు వాజ్‌పేయీ ముందుచూపుతో స్వర్ణచతుర్భుజి రహదారులు తెచ్చారని.. ఆయన వేసిన రోడ్ల వల్లే దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. రూ.5 వేల కోట్ల విలువైన జాతీయ రహదారులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. "ఇవాళ ఏపీలో రూ.5వేల కోట్లతో 29 హైవే ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేసుకున్నాం. ఎన్డీయే వచ్చాక దేశంలో కీలకమైన ప్రాజెక్టులు చేపట్టింది. ఇవాళ హైవేల నిర్మాణ వేగం మూడురెట్లు పెరిగింది. అడవితల్లి - మిగతా3లో

# ఈవెంట్ మేనేజ్ మెంట్ రంగానికి ఏపీ ప్రోత్సాహం

### పర్యాటక, ఆతిథ్య రంగాల్లో ఏపీది కీలకపాత్ర

### రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ లో జరుగుతున్న ఈవెంట్ అండ్ ఎంటర్ టైన్ మెంట్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ వార్షికోత్సవ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్




**(అంకుశం, ఉదయ్ పూర్, ఆగస్టు 2):**

పర్యాటక, ఆతిథ్య రంగాల్లో కీలకపాత్ర పోషిస్తున్న ఈవెంట్ మేనేజ్ మెంట్ రంగానికి ఏపీలోని కూటమి ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందిస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.రాజస్థాన్‌లోని - మిగతా2లో

### దేశంలో నీటి కొరత లేదు..

# నిర్వహణే సమస్య

- ఏపీ అభివృద్ధిలో నౌకాయాన శాఖ కీలక పాత్ర పోషిస్తోంది
- షిప్పింగ్, పోర్టులు, రోడ్లు అభివృద్ధి చెందితే ఆ దేశం వేగంగా అభివృద్ధి చెందుతుంది



**మంగళగిరి**

దేశ ప్రగతిలో నీరు, విద్యుత్, రవాణా, కమ్యూనికేషన్ ప్రముఖ పాత్ర పోషిస్తాయని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఏపీ అభివృద్ధిలో నౌకాయాన శాఖ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. మంగళగిరి వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రంలోని రూ.5,233 కోట్ల విలువైన జాతీయ రహదారులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. - మిగతా3లో

# ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలి

-మొదటిపేజీ తరువాయి

రూ.7,000 జమ చేశాం. ఈ విడతలో రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ధి కలుగుతోంది." అని సీఎం తెలిపారు. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు ఇచ్చాం. గత ప్రభుత్వం అందరికీ ఇస్తామని ఎన్నికల్లో చెప్పి తీరా గెలిచాక మాట మార్చి ఒక్కరికే పరిమితం చేశారు. దీపం పథకం కింద ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు నింపాను. దీపం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇందుకోసం రూ. 2,700 కోట్లు వెచ్చిస్తున్నాం. ఈనెల ఆగస్టు 15న స్త్రీ శక్తి కింద ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. దీని వల్ల రాష్ట్రంలోని 2 కోట్ల 60 లక్షలమంది మహిళలకు లబ్ధి చేకూరుతుంది. మీ పెద్దలు ఇచ్చిన ఆస్తి కంటే నేను నెలవారీ చేసే సాయమే ఎక్కువ. ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు పెట్టి రూ.5 కే భోజనం పెడుతుంటే గత ప్రభుత్వం క్యాంటీన్లను మూసేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. సాగుకోసం 875 కిసాన్ డ్రోన్లు త్వరలో సేవలు అందించనున్నాయి. ఈ ఏడాది బడ్జెట్‌లో మరో వెయ్యి కిసాన్ డ్రోన్లు సమకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.



ముందు చూపుతో అన్ని రిజర్వాయర్లకు నీరు వదలడంతో 700 టీఎంసీలతో రిజర్వాయర్లన్నీ కళకళలాడుతున్నాయి. శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల, కాటన్ బ్యారేజ్, ప్రకాశం బ్యారేజ్, సోమశిలలో సమృద్ధిగా నీరు ఉంది. ఎవరికీ తాగు, సాగు నీటి కొరత లేకుండా నదుల అనుసంధానం చేస్తాం. భూగర్భ జలాల పెంపుపై ప్రజలు కూడా దృష్టి సారించాలని కోరుతున్నాను. 2014-19 మధ్య కాలంలో సాగునీటి రంగానికి రూ. 68 వేల కోట్లు ఖర్చు చేయగా గత ప్రభుత్వం రూ. 12 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. గత పాలకులు ఉచిత బీమా పథకాన్ని నాశనం చేస్తే కూటమి అధికారంలోకి వచ్చాక మళ్లీ మేం దాన్ని పునరుద్ధరించాం. వైసీపీ హయాంలో రూ.1,670 కోట్ల ధాన్యం డబ్బులను రైతులకు ఎగ్గొట్టారు. కూటమి వచ్చాకే ఆ బకాయిలన్నీ చెల్లించాం. గుండ్లకమ్మ గేట్లకు మేం మరమ్మతులు చేసి ప్రాజెక్టును సంరంక్షించాం. వెలిగొండను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. వచ్చే సీజన్ కి ఫేజ్ వన్ పూర్తిచేసి కృష్ణా జలాలు వెలిగొండ ద్వారా ప్రకాశం జిల్లాకు తీసుకువస్తాం. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. రాజకీయ ముసుగు వేసుకున్న నేరస్తులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# ఈవెంట్ మేనేజ్ మెంట్ రంగానికి ఏపీ ప్రోత్సాహం

-మొదటిపేజీ తరువాయి




ఉదయ్ పూర్ ఫెయిర్ మౌంట్ ప్యాలెస్ లో ఆగస్ట్ 1-3 వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈవెంట్ అండ్ ఎంటర్ టైన్ మెంట్ మేనేజ్ మెంట్ అసోసియేషన్-2025 వార్షికోత్సవ కార్యక్రమానికి మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర పర్యాటక శాఖ ఉన్నతాధికారులు అజయ్ జైన్, ఆమ్రపాలి కాట హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీటీడీసీ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ లో పలువురు ఈవెంట్ మేనేజర్లతో వారు చర్చించారు. స్వర్ణాంధ్ర టూరిజం విజన్ 2029ను, ఏపీలో పర్యాటక వృద్ధికి గల అవకాశాలను కూలంకషంగా వివరించారు. ఈ రంగం ద్వారా రాష్ట్ర ఆర్థిక అభివృద్ధితో పాటు ఉపాధి అవకాశాల పెంచడానికి కృషి చేస్తోందని తెలిపారు. సరికొత్త ఆలోచనలతో, సృజనాత్మకతతో కూడిన కార్యక్రమాల ద్వారా పర్యాటకులను ఆకర్షించాలని నిర్ణయించామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఏపీ పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఉందని ఇన్వెస్టర్లకు చెబుతూ నూతన పర్యాటక పాలసీ విధివిధానాలు, రాష్ట్ర వనరుల గురించి, పర్యాటకాభివృద్ధిలో ఈవెంట్ మేనేజ్ మెంట్ భాగస్వామ్య ఆవశ్యకతను వివరించారు. ఏపీ పర్యాటకంలో పెట్టుబడులు పెడితే భరోసా కల్పించే బాధ్యత మాదని ఈ సందర్భంగా ఇన్వెస్టర్లకు వారు వివరించారు. ప్రస్తుతం ఏ రంగంలోనైనా ఎలాంటి కార్యక్రమం చేపట్టాలన్నా ఈవెంట్ మేనేజ్ మెంట్ పరిశ్రమ భాగస్వామ్యం తప్పనిసరి అని మంత్రి దుర్గేష్ అన్నారు. పర్యాటక అభివృద్ధిలో ప్రకృతి సౌందర్యంతో పాటు ఈవెంట్ మేనేజ్మెంట్ ల ఏర్పాటు అవసరాన్ని వివరించారు. మారుతున్నప్రపంచంలో ఈవెంట్ మేనేజ్ మెంట్ కి ప్రాముఖ్యత సంతరించుకుందని, ప్రజల్లో పెరుగుతున్న పర్యాటక ఆసక్తిని, ఇంట్లో జరిగే శుభకార్యాలు మొదలుకొని సినిమా ఫంక్షన్ల వరకు చేస్తున్న ఈవెంట్లను, ఈవెంట్ మేనేజ్ మెంట్ కు పెరిగిన ఆదరణ, ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకొని పర్యాటకాభివృద్ధిలో భాగస్వామ్యులను చేయాలని భావిస్తున్నామన్నారు. అందులో భాగంగా ఏపీ టూరిజం అథారిటీ 21 ఈవెంట్ మేనేజ్ మెంట్ ఏజెన్సీలను 2 కేటగిరీల క్రింద ఎంప్యానెల్ మెంట్ చేసిందన్నారు. కేటగిరి ఏలో మెగా, జిల్లా స్థాయి ఈవెంట్స్, కేటగిరి బీలో జిల్లా స్థాయి ఈవెంట్స్ ఉంటాయన్నారు. 110కి పైగా టూరిజం ఆపరేట్లను ఎంప్యానెల్ చేసిన విషయం వెల్లడించారు. ఈ నేపథ్యంలో తిరుపతి, విజయవాడ, విశాఖపట్నంలో మీటింగ్స్, ఇన్సెంటివ్స్, కన్వెన్షన్స్, ఎగ్జిబిషన్స్ (ఎంఐసీఈ), వైజాగ్ బీచ్, కాకినాడ, అమరావతిలలో మ్యూజిక్ మరియు ఎంటర్ టైన్ మెంట్ ఈవెంట్స్,లేపాక్షి, తిరుపతి, అమరావతిలో పండుగలు, ఫెయిర్స్, విజయవాడ, తిరుపతిలో స్పోర్ట్స్ ఈవెంట్స్, కూచిపూడి గ్రామం,అమరావతి, వైజాగ్ లో ఆర్ట్ అండ్ కల్చరల్ ఈవెంట్స్, దిండి, అరకు వ్యాలీ, హార్సిలీ హిల్స్ లో డెస్టినేషన్ వెడ్డింగ్స్, తిరుపతి, అమరావతిలో ఎడ్యుకేషనల్ ఈవెంట్స్ నిర్వహించి తద్వారా పర్యాటకులను ఆకర్షించాలని భావిస్తున్నామన్నారు. అంతేగాక పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకులు ఎక్కువ రోజులు ఉండేందుకు తాము చర్యలు చేపట్టామని అందులో భాగంగా ఈవెంట్ మేనేజ్ మెంట్ లను వినియోగించుకుంటామన్నారు. ఆయా ప్రాంతాల్లో కన్వెన్షన్ సెంటర్స్, హోటళ్లలో, కల్చరల్ హబ్స్ , రిసార్ట్స్, స్టేడియం, అడ్వెంచర్ జోన్ లు, మ్యూజియం, విశ్వవిద్యాలయాలు, పరిశోధన కేంద్రాల్లో ఈ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించామన్నారు. ఈ క్రమంలో ఈవెంట్ ఇండస్ట్రీ ఎకో సిస్టమ్ సృష్టికి బాటలు వేస్తున్నామన్నారు. ఇప్పటికే సంబంధిత కార్యక్రమాలకు సంబంధించిన ప్రచార కార్యక్రమాలు, బ్రాండింగ్, మార్కెటింగ్, పరిశ్రమ భాగస్వామ్యులను అనుసంధానించడం, మేనేజ్ మెంట్ కంపెనీలు, ఈవెంట్ ల ఎంప్యానెల్ మెంట్, ఈవెంట్ క్యాలెండర్ తదితరాలపై దృష్టిసారించామన్నారు. ఈ నేపథ్యంలో 8 మెగా ఈవెంట్స్, 15 జిల్లా ఈవెంట్స్ నిర్వహించేందుకు ఈవెంట్ క్యాలెండర్ ను సిద్ధం చేశామన్నారు. ఈవెంట్ మేనేజ్ మెంట్ భాగస్వామ్యం కోసం ఈవెంట్ మరియు ఎంటర్‌టైన్‌మెంట్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్, ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ ఎగ్జిబిషన్స్ అండ్ ఈవెంట్స్ ప్రొఫెషనల్ కన్వెన్షన్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్, ది గ్లోబల్ అసోసియేషన్ ఆఫ్ ది ఎగ్జిబిషన్ ఇండస్ట్రీ, సొసైటీ ఫర్ ఇన్సెంటివ్ ట్రావెల్ ఎక్సలెన్స్, ఇంటర్నేషనల్ కాంగ్రెస్ మరియు కన్వెన్షన్ అసోసియేషన్, ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ ప్రొఫెషనల్ కాంగ్రెస్ ఆర్గనైజర్స్, మీటింగ్ ప్రొఫెషనల్స్ ఇంటర్నేషనల్, యూనియన్ ఇంటర్నేషనల్ అసోసియేషన్స్ తదితర సంస్థల సహకారం తీసుకుంటున్నామన్నారు. గడిచిన 6 నెలల్లో ఏపీ ప్రభుత్వం 85కి పైగా ప్రఖ్యాత హోటల్లు, ఎంఐసీఈలతో ఎంవోయూలు కుదుర్చుకుందని మంత్రి దుర్గేష్ తెలిపారు. అంతేగాక 10,655 కోట్ల పెట్టుబడులు రాబట్టామన్నారు. తద్వారా 8163 గదులు ఏర్పాటు అవుతాయని, 7 ఎంఐసీఈ కన్వెన్షన్ సెంటర్ లు నెలకొల్పబడుతాయన్నారు. వీటి ద్వారా రాబోయే నాలుగేళ్లలో 22325 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కలగనుందన్నారు.

హోమ్ స్టేలు, క్యారవాన్ టూరిజం, క్యారవాన్ పార్కులు, హాప్ ఆన్ హాప్ ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సులు, టెంట్ సిటీలు, అడ్వెంచర్, వాటర్ స్పోర్ట్స్, క్రూజ్, సీప్లేన్, హెలి టూరిజం తదితర ప్రత్యేక అనుభవాలను పర్యాటకులకు కల్పించాలని భావిస్తున్నామని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఆ దిశగా అడుగులు పడ్డాయని మంత్రి వివరించారు. ల్యాండ్ అలాట్ మెంట్ , ఎంప్లాయిమెంట్ , బార్ లైసెన్స్ ఫీ,మైక్రో బ్రేవరీస్ క సడలింపు, క్యారవాన్, హోమ్ స్టే తదితర పాలసీలను సమర్థవంతంగా రూపొందిస్తున్నామన్నారు.

# దేశ ప్రగతికి, పురోగతికి సంబంధించిన కార్యక్రమానికి ఏపీ వేదికైంది

-మొదటిపేజీ తరువాయి

బాట పేరుతో గిరిజన ప్రాంతాల్లోనూ రోడ్లును నిర్మిస్తున్నారు. 78 ఏళ్లుగా రోడ్లు లేని గిరిజన ప్రాంతాలకు ఇప్పుడు రోడ్లు వేస్తున్నారు. డోలీ మోతలు లేకుండా చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నడుంబిగించాయి. మెరుగైన రోడ్లపైనే రాష్ట్ర ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుంది. కూల్చితవేల ప్రభుత్వం, రోడ్లు వేయని ప్రభుత్వాన్ని చూశాం. మరో 15 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం బలంగా ఉండాలి" అని అన్నారు. "కూల్చివేతలతో గత ప్రభుత్వం మొదలైతే.. ప్రతీ గ్రామంలో కూటమి ప్రభుత్వం గుంతలు పూడ్చి కొత్త రహదారులు నిర్మిస్తోంది. కూటమి ఐక్యతను దెబ్బతీసే కుట్రలన్నింటినీ ఐక్యతతో ఛేదిద్దాం. కూటమి నాయకుల మధ్య చిన్న చిన్న పొరపొచ్చాలు వచ్చినా.. పరిష్కరించుకుని కలసికట్టుగా ముందుకు సాగుదాం. అభివృద్ధిలో ప్రజలంతా భాగస్వాములు కావాలి. ఇవాళ దేశ ప్రగతికి, పురోగతికి సంబంధించిన కార్యక్రమానికి ఏపీ వేదికైంది. సుస్థిర ఆర్థికాభివృద్ధితో దేశం ముందుకెళ్తోంది. వికసిత్ భారత్-2047 లక్ష్యాలకు ప్రధాన ఆయుధం మౌలిక వసతుల కల్పన. హైవే మాన్ ఆఫ్ ఇండియాగా గడ్కరీ జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తున్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి గడ్కరీ.. ఈ ముగ్గురి విజన్‌తో దేశం, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాయి" అని పవన్ అన్నారు.

కూటమి ఐక్యతను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారు..

కూటమిలో ఉన్న మూడు పార్టీల్లోని నేతలు, కార్యకర్తలకు చిన్నచిన్న పొరపచ్చాలు ఉన్నా.. మీ స్థాయిలోనే పరిష్కరించుకొని ముందుకెళ్లాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. మన కూటమి ఐక్యతను దెబ్బతీయడానికి వైసీపీ నేతలు ఎంతో ప్రయత్నం చేస్తారని.. మనం జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. అభివృద్ధిలో వెనుకబడ్డ ఆంధ్రప్రదేశ్ తిరిగి ముందుకు వెళ్లే ప్రయత్నం చేయాలని ఆకాంక్షించారు. కనీసం 15 సంవత్సరాలు ఈ కూటమి చాలా బలంగా ఉండాలని ఉద్ఘాటించారు. తమ ఈ ప్రయత్నం వల్లే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని నొక్కిచెప్పారు. ఈరోజు రోడ్లు వేయడమే కాదని.. ఇది భారత భవిష్యత్తుకు బలమైన పునాదని పవన్ కల్యాణ్ అభివర్ణించారు. ఈ దేశ ప్రగతికి చిహ్నాలు రవాణా మార్గాలని నొక్కిచెప్పారు. గోల్డెన్ క్వార్డలేటర్ ద్వారా రహదారులు దేశ దశదిశను దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయి మార్చారని కొనియాడారు. భారతదేశం ఎదుగుదలకు అసలైన బలం మౌలిక వసతులని.. దీనికి ప్రధాన కారణం కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అని ఉద్ఘాటించారు. 2014లో దేశంలో జాతీయ రహదారులు 91 వేల కిలోమీటర్లు ఉండగా.. ఇప్పుడు లక్షా 40వేల కిలోమీటర్లకు చేరిందని చెప్పుకొచ్చారు. నిర్మాణ వేగం మూడు రెట్లు, బడ్జెట్ ఆరురెట్లు పెరిగిందని వివరించారు. అందుకే గడ్కరీని హైవే మ్యాన్ ఆఫ్ ఇండియాగా పిలుస్తారని ప్రశంసించారు పవన్ కల్యాణ్. గత జగన్ ప్రభుత్వానికి కేంద్రప్రభుత్వం నుంచి సహకారం వచ్చినా సరైన విధంగా స్పందించలేదని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ కింద కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.550కోట్లు ఇస్తే ఏపీ ప్రభుత్వం రూ.50కోట్లు ఇచ్చి రోడ్లు వేశామని వెల్లడించారు. రవాణా లేని ఏజెన్సీ ప్రాంతాలను రోడ్లతో కలుపుతున్నామని.. అక్కడ డోలీ మోతలు లేకుండా చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.50 కోట్లు ఇవ్వడంతో రూ.1000 కోట్లతో రోడ్లు వేయగలిగామని చెప్పుకొచ్చారు. అటవీ అనుమతుల తోనే రోడ్లకు ప్రణాళికలు వేసి ముందుకు తీసుకెళ్తున్నామని ఉద్ఘాటించారు. గత జగన్ ప్రభుత్వాన్ని చూశామని.. కూల్చివేతలతో ఆ ప్రభుత్వం మొదలైందని.. కనీసం రోడ్లు కూడా వేయలేదని, రహదారులపై గుంతలు పూడ్చలేదని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వంలో ఇప్పుడు రహదారులు, హైవేలు నిర్మిస్తున్నామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## నిందితులకు కఠిన శిక్షలో ప్రాసిక్యూషన్ కీలక భూమిక పోషించాలి

-మొదటిపేజీ తరువాయి

న్యాయస్థానాల్లో హాజరయ్యేలా చేయాలని సూచించారు. 'హోస్టైల్' కేసులను తగ్గించేందుకు సెక్షన్ 15- ఏ ( ఎస్సీ, ఎస్టీ చట్టం ) ప్రకారం ముందస్తు చర్యలు తీసుకోవాలని, విక్టిమ్ ప్రొటెక్షన్ స్కీమ్ అమలులో ఉంచాలని వివరించారు. బాధితుని పట్ల మానసిక, ఆర్థిక పరిరక్షణ %-% పథకాలపై అవగాహన

బాధితుల ఆర్థిక, మానసిక పరిరక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాసం, నష్టపరిహారం, ఉద్యోగావకాశాల వంటి పథకాలపై బాధితులకు స్పష్టమైన అవగాహన కల్పించాల్సిన బాధ్యత కూడా ప్రాసిక్యూటర్లదేనని తెలిపారు. బాధితులు నిందితుల ఒత్తిడులకు లోనవకుండా, న్యాయానికి సహకరించేలా వారిని మార్గనిర్దేశం చేయాలని సూచించారు. నష్టపరిహారం %-% నిందితుల ఆర్థిక స్థితిని పరిశీలించి చర్యలు

నష్టపరిహారం విషయంలో, సుప్రీం కోర్టు మార్గనిర్దేశాల ప్రకారం, అవసరమైతే నిందితుల ఆర్థిక స్థితిని విచారించి కోర్టులో నుంచి నష్టపరిహారం పొందే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇది బాధితునికి న్యాయపరంగా ఊరట కలిగించడమే కాక, నేరానికి ప్రతిఘాతంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

దర్యాప్తు నాణ్యత %-% వీడియో రికార్డింగ్ లు కీలకం

ఇప్పటికే 2023 లో భారతీయ శిక్షా కోడ్ మరియు సాక్ష్యాధినియమాల్లో చేసిన సంస్కరణల ప్రకారం, విచారణ దశలో లేదా ట్రయల్ సమయంలో సాక్షుల వాంగ్మూలాలను వీడియో రూపంలో నమోదు చేయడం తప్పనిసరి చేయబడిందని గుర్తుచేశారు. ఇది విచారణ లోపాలను తగ్గించి, నిజ న్యాయానికి దోహదపడుతుంది. విచారణ లోపాలపై అప్రమత్తత %-% సమన్వయంతో సమస్యల పరిష్కారం

ప్రాసిక్యూటర్లు, విచారణ అధికారుల మధ్య సమన్వయం పెరిగితే, కేసుల లోపాలను సకాలంలో గుర్తించి పరిష్కరించవచ్చని, తద్వారా హోస్టైల్ కేసుల సంఖ్య తగ్గించి శిక్షల శాతం పెంచడం సాధ్యమవుతుందని వివరించారు. అపీల్స్ దాఖలుపై దృష్టి %-% తగిన శిక్షపై న్యాయ పోరాటం

అత్యల్ప శిక్షలు, నిందితుల విముక్తి వంటి సందర్భాల్లో బాధితునికి న్యాయం చేకూర్చేందుకు సమర్థంగా అప్పీలు దాఖలు చేయాలని డైరెక్టర్ ఆదేశించారు.

ఎస్సీ, ఎస్టీ బాధితుల హక్కుల పరిరక్షణలో ప్రాసిక్యూషన్ కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని తెలిపారు. నేరస్తులకు శిక్ష పడటం ద్వారా బాధితులకు న్యాయం, సమాజానికి సందేశం ఇవ్వాలన్నదే ప్రాసిక్యూషన్ లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ సమీక్ష సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల డిప్యూటీ డైరెక్టర్లు, జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, సోషల్ వెల్ఫేర్ శాఖ అధికారులు, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ప్రాసిక్యూషన్ జాయింట్ డైరెక్టర్లు వి. రాజేంద్ర ప్రసాద్ మరియు ఎం. విజయ, అలాగే సోషల్ వెల్ఫేర్ శాఖ జాయింట్ డైరెక్టర్ రంగలక్ష్మీ దేవి తదితరులు హాజరయ్యారు

## ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో బిగ్‌బాస్ అరెస్ట్ ఖాయం

**గుంటూరు :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో బిగ్‌బాస్ జగన్‌ను కూడా ఆధారాలు దొరకగానే సిట్ అధికారులు అరెస్ట్ చేస్తారని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఏపీలో లిక్కర్ స్కామ్ జరిగిందని అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. ఈ స్కాంలో ఆధారాలు లేకుండా వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చేయరని తెలిపారు. ఈ స్కామ్‌లో సిట్ అధికారులు అన్ని ఆధారాలు సేకరిస్తుందని వెల్లడించారు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్. శనివారం గుంటూరు జిల్లాలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో పెమ్మసాని మాట్లాడారు. తమ ప్రభుత్వంలో సూపర్ సిక్స్‌తో పాటు అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, పథకాలకు రూ.50,000ల కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. గత జగన్ ప్రభుత్వంలో రూ.1000లు పింఛన్ పెంచడానికే ఐదేళ్లు పట్టిందని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వం రైతు భరోసా కింద రూ. 13000 మాత్రమే ఇచ్చిందని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం అన్నదాత సుఖీభవలో రూ. 20,000 ఇస్తున్నామని వెల్లడించారు. కేంద్రం ప్రభుత్వంతో కలిపి అన్నదాత సుఖీభవ మూడు విడతల్లో ఇస్తున్నామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఎక్కడ హామీలు అమలు చేయలేదో చెప్పాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రశ్నించారు.

## దేశంలో నీటి కొరత లేదు.. నిర్వహణే సమస్య

-మొదటిపేజీ తరువాయి

అనంతరం ఆయన మాట్లాడుతూ.. షిప్పింగ్, పోర్టులు, రోడ్లు అభివృద్ధి చెందితే ఆ దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. "ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నాం. కొద్దికాలంలోనే జపాన్‌ను అధిగమించాం. ఒకటి, రెండు స్థానాల్లో అమెరికా, చైనా ఉన్నాయి. మోదీ హయాంలో మన రైతులు విద్యుత్ తయారు చేస్తున్నారు. ఇథనాల్ వల్ల దేశంలో రూ.లక్షల కోట్లు ఆదా అవుతాయి. భవిష్యత్‌లో విమానాలు కూడా రైతులు తయారు చేసే ఇంధనంతోనే నడుస్తాయి. ఇథనాల్, మిథనాల్, సీఎన్‌జీ, బయో డీజిల్ వినియోగం వేగంగా పెరుగుతోంది. ఈవీ వాహనాల తయారీ శరవేగంగా పెరుగుతోంది. లిథియం బ్యాటరీల ఖర్చు క్రమంగా తగ్గుతోంది. వంద శాతం ఇథనాల్‌తో నడిచే వాహనాలు రావాలి. కాలుష్య రహిత దేశమే మన లక్ష్యం కావాలి. ఈ ఆర్థిక సంవత్సరంలోనే రూ.లక్ష కోట్లతో పనులు ప్రారంభిస్తాం. నాగ్‌పుర్, జబల్‌పుర్‌లో వరిగడ్డి వినియోగించి రోడ్లు వేశాం.

చంద్రబాబు విజన్ గురించి ఎప్పుడూ వినేవాళ్లం..

ఏపీ అన్ని రంగాల్లో వేగంగా దూసుకుపోతోంది. మంచి నాయకుడు ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. చంద్రబాబు విజన్ గురించి ఎప్పుడూ వినేవాళ్లం. ఆయన లాంటి విజన్ ఉన్న నాయకుడు అరుదుగా ఉంటారు. ఆయన ఎప్పుడూ భవిష్యత్ గురించే ఆలోచిస్తారు. ఏటా వేల టీఎంసీల గోదావరి నీరు సముద్రంలో వృథాగా కలుస్తోంది. మనదేశంలో నీటి కొరత సమస్య లేదు.. నీటి నిర్వహణే పెద్ద సమస్య. అందుకే రాష్ట్రాల మధ్య వివాదాలు వస్తున్నాయి. మనదేశ జీడీపీలో వ్యవసాయ రంగం వాటా 12 శాతం. అది 22 శాతానికి పెరగాలనేది మా లక్ష్యం" అని గడ్కరీ అన్నారు.

## 8 పెళ్లిళ్లు పూర్తి... 9 మ్యారేజ్ బ్రేక్

**ముంబై :** పెళ్లికాని దనవంతులే ఆమె టార్గెట్, మ్యాట్రిమోనీ, షాదీడాట్‌కామ్ వంటి వెబ్‌సైట్ల నుంచి ధనికులైన పెళ్లికాని వ్యక్తుల వివరాలు సేకరించి వాళ్లకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో రిక్వెస్ట్‌లు పెట్టి వారితో పరిచయం పెంచుకుంటుంది. అలా వాళ్లతో మెల్లగా మాటలు కలిపి తన మాయలోకి దించుతుంది. కొన్ని సమస్యల కారణంగా తన భర్తలో విడాకులు తీసుకోవాల్సి వచ్చిందని, తన కు ఒక బిడ్డ ఉందని చెప్పి వాళ్లకు మానసికంగా దగ్గరవుతుంది. ఇలానే వాళ్లను ప్రేమలోకి దించి దాన్ని పెళ్లి వరకు తీసుకెళుంది. ఇలానే దాదాపు 8 మందిని పెళ్లాడింది. తొమ్మిదో పెళ్లి కోసం సిద్ధమవుతూ పోలీసులకు చిక్కింది. ఈ ఘటన మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌లో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగ్‌పూర్‌కు చెందిన సమీరా ఫాతిమా అనే ఈ మహిళ మొదట్లో ఉపాధ్యాయిగా పనిచేస్తూ జీవనం సాగించేది. ఈజీ మనీ ఫాస్ట్ లైఫ్‌కు అలవాటు పడిన ఈమే సులభంగా ఎక్కువ డబ్బులు సంపాదించేందుకు ఈ అక్రమ మార్గాలను ఎంచుకుంది. అనుకున్న ప్రకారం పెళ్లికాని ధనవంతులకు వలవేసి వాళ్లను పెళ్లి చేసుకొని కొన్ని రోజులు కాపురం చేశాక.. పథకం ప్రకారం తనకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తుంది. అందుకు పెళ్లి చేసుకున్న వ్యక్తులు నిరాకరిస్తే వాళ్లను బెదిరించేందుకు ఈమెకు ఒక గ్యాంగ్ కూడా ఉంది. ఇలా ఇప్పటి వరకు సుమారు 8 మందిని పెళ్లాడి వాళ్ల నుంచి డబ్బులు కాజేసింది.

## ప్రపంచ వృద్ధిలో భారత్ వాటా...

**లక్నో :** భారత ఆర్థిక వ్యవస్థ 'చచ్చిపోయింది' (డెడ్ ఎకానమీ) అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తీవ్ర విమర్శలపై ప్రధాని నరేంద్ర మోదీ గట్టిగా బదులిచ్చారు. భారత్ త్వరలోనే ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించబోతోందని, విమర్శలకు గణాంకాలే సమాధానం చెబుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం భారత, అంతర్జాతీయ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల ట్రినిడాడ్ అండ్ టొబాగో పర్యటనలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధాని మోదీ ఈ విషయంపై స్పందించారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలిచిందని ఆయన స్పష్టం చేశారు. ం

# సెమీస్ చేరిన కదిరి టీచర్స్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్

**- బ్యాటింగ్ లో రాణించిన రఫీ, గణేష్, రవి, లాలూ**
**- బౌలింగ్ లో రాణించిన గణేష్, కుల్లాయి నాయక్, వెంకీ, ప్రవీణ్**







**అంకుశం స్పోర్ట్స్ అనంతపురం ఆగస్టు 02:** ఫాదర్ ఫెర్రర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నీ సెమీఫైనల్స్ కు చేరిన కదిరి టీచర్స్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ జట్లు ఆంధ్రప్రదేశ్ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్ మొదటి రౌండ్ క్వాటర్ ఫైనల్స్ మ్యాచ్ లు ఈ రోజు అనంతపురం ఆర్డీటీ బి గ్రౌండ్లో జరిగాయి ఉదయం కదిరి టీచర్స్ రైల్వే యూ.ఎస్.ఎఫ్.డి జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో కదిరి టీచర్స్ 81 పరుగులతో విజయం సాధించి సెమీఫైనల్స్ కు చేరుకుంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కదిరి టీచర్స్ 20 ఓవర్లలో 195/8 పరుగులను చేశారు. కదిరి టీచర్స్ బ్యాటర్లు రఫీ (41) గంగాధర్ (34), కుల్లాయి నాయక్ (18), చంద్రశేఖర్ (17), పవన్ (16) పరుగులు చేశారు. రైల్వే యూ.ఎస్.ఎఫ్.డి బౌలర్లు గణేష్ 3 వికెట్లు, కార్తిక్ 2 వికెట్లు, విశ్వ, సూరి, ఆలంకార్ ఒక్కొక వికెట్ తీసుకున్నారు. రైల్వే యూ.ఎస్.ఎఫ్.డి 12 ఓవర్లలో 114 పరుగులకు ఆలౌట్ అయింది. గణేష్ (32), ఎల్లప్ప (27), కార్తిక్ (10) పరుగులు తీశారు. కదిరి బౌలర్లు కుల్లాయి నాయక్ 4 వికెట్లు, రవి 2 వికెట్లు, ఆనంద్, చంద్ర నాగేంద్ర ఒక్కొక వికెట్ తీసుకున్నారు

**ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వర్సెస్ స్కూల్ ఎడ్యుకేషన్**

మధ్యాహ్నం ఆర్డీటీ బి గ్రౌండ్లో ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ మ్యాచ్ లో ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ 17 పరుగులతో విజయం సాధించి సెమీఫైనల్స్ లో చోటు సంపాదించింది టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ 20 ఓవర్లలో 164/6 పరుగులు తీశారు రవి (34) ఉదయ్ (25) దినేష్ (24) శిరీష్ (20) పరుగులు తీశారు. స్కూల్ ఎడ్యుకేషన్ బౌలర్లు నల్లప్ప, మహేష్ చెరో రెండు వికెట్లు, కార్తిక్, రాము ఒక్కొక వికెట్ తీసుకున్నారు స్కూల్ ఎడ్యుకేషన్ 18.2 ఓవర్లలో 147 పరుగుల ఆలౌట్ అయింది ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ 17 పరుగులతో విజయం సాధించింది. లాలూ 31 అలీ 20 శ్యామ్ 19 మాహేష్ 16 పరుగులు తీశారు. వెంకీ 4 వికెట్లు, ప్రవీణ్ 3 వికెట్లు నల్లప్ప లోకేష్ చెరో వికెట్ తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగస్థుల టోర్నీ రెండో రౌండ్ క్వాటర్ ఫైనల్స్ మ్యాచ్ లు రేపు కూడా కొనసాగుతాయని వెట్రన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయరాజు తెలిపారు. APSDT ఆధ్వర్యంలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్ రెండవ రౌండ్ క్వాటర్ ఫైనల్స్ (03/08/2025) ఆదివారం మ్యాచ్ ల వివరాలు

గ్రౌండ్-ఎ
09.00 am రైల్వే ఇంజనీర్స్ వర్సెస్ పంచాయతీ రాజ్

గ్రౌండ్-బి
09.00 am అనంతపురం పోలీస్ వర్సెస్ కసాపురం దేవస్థానం

FVF EMPLOYEES PREMIER LEAGUE 2024
A.P. VETERANS CRICKET ASSOCIATION
APVCA
A.P. VETERNAS CRICKET ASSOCIATION
ANANTHAPURAMU (AP)

# పీఎం కిసాన్ పథకం" మొదటి విడత ప్రారంభం

**- : జిల్లాలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద 2,75,642 మంది రైతులకు రూ.192.95 కోట్ల లబ్ధి**
**- : ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**




**అంకుశం న్యూస్ అనంతపురం, ఆగస్టు 02 :** ప్రకాశం జిల్లా దర్శి మండలం ఈస్ట్ వీరాయపాలెం గ్రామం నుంచి శనివారం సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడంలో భాగంగా "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం" 2025 - 26 మొదటి విడత ప్రారంభోత్సవం కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు పాల్గొన్నారు.లికూడేరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద నిర్వహించిన "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం" 2025 - 26 మొదటి విడత ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, తహసీల్దార్ మహబూబ్ భాష, సర్పంచ్ లాలితమ్మ, ఎడిఏ అల్తాఫ్ భాష, మండల వ్యవసాయ శాఖ అధికారి శివకుమార్, మాండల కన్వీనర్ మురళి, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

- లిఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ సూపర్ సిక్స్ లో ఇచిన హామీలలో భాగంగా నేడు ముఖ్యమంత్రి దర్శి నుండి అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ నిధులను విడుదల చేశారన్నారు. జిల్లాలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద 2,75,642 మంది రైతులకు రూ.192.95 కోట్ల లబ్ధి చేకూరడం జరిగిందన్నారు. ఇందులో పీఎం కిసాన్ కింద రూ.55.13 కోట్లు, అన్నదాత సుఖీభవ కింద రూ.137.82 కోట్లు వెరసి రూ.192.95 కోట్లను రైతుకు ఖాతాలకు జమ చేయడం జరిగిందని తెలిపారు. దేశంలో మన రాష్ట్రంలో ఈ పథకం కింద పెద్దఎత్తున రైతులకు ఆర్థిక సహకారం అందించడం జరుగుతోందన్నారు. అర్హత కలిగిన ప్రతి రైతుకు ఈ పథకం కింద లబ్ధి చేకూర్చడం జరుగుతోందని, ఇందులో ఏవైనా సమస్యలు ఉంటే మాకు తెలపాలని, వాటిని పరిష్కరిస్తామని పేర్కొన్నారు.లిపెద్ద ఎత్తున రైతులకు మేలు చేకూరేలా మన రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఏడాదిలో మూడు విడతల్లో 14 వేల రూపాయలు, కేంద్ర ప్రభుత్వం 6 వేల రూపాయలను వెరసి మొత్తం 20 వేల లబ్ధి చేకూరుస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన 13,500 రూపాయల కన్నా మిన్నగా కూటమి ప్రభుత్వం 20వేల రూపాయలు ఇస్తోందని తెలిపారు. రైతుల ఈకేవైసి పెండింగ్ లేకుండా పూర్తి కావాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా దర్శి మండలం వీరాయపాలెం గ్రామం నుండి మొదటి విడత 2025- 26 నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశారన్నారు

- రాష్ట్రం మొత్తం మీద 46.86 లక్షల మంది అర్హులైన రైతులకు ఈ సహాయం అందుతోంది. కేంద్రం ?831.53 కోట్లు మరియు రాష్ట్రం ?2,343 కోట్లు వెరసి 3174.53 కోట్ల రూపాయల పంపిణీకి శ్రీకారం చుట్టింది.

- ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద కూడేరు మండలంలోని 9,454 మంది రైతులకు 6.62 కోట్ల రూపాయల మెగా చెక్కును ఇంచార్జి జిల్లా కలెక్టర్, తదితరులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజల న్యాయం కోసమే జాగృతి లక్ష్యం.. సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు.

**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 2:** పట్టణ, గ్రామీణ, అట్టడుగున ఉన్న ప్రజలందరికీ న్యాయంకూర్చడమే జాగృతి కమిటీ యొక్క లక్ష్యము అని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా కోర్టు చాంబర్లో జాగృతి కమిటీ సభ్యులతో జడ్జి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాగృతి కమిటీ నిర్వహించాల్సిన విధి,విధానాలు, ప్రజల వద్దకు న్యాయం జరిగే పలు సూచనలను వారి వివరించారు. అనంతరం జడ్జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎక్కడైనా సరే అన్యాయం జరిగిన చోట ఆ సమస్యను పరిష్కరించేంత వరకు జాగృతి కమిటీ కృషి చేయాలని తెలిపారు. ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించే దిశగా సమన్వయంతో కమిటీ ముందుండాలని తెలిపారు. న్యాయవ్యవస్థ, చట్టాలపై పూర్తి దశలో ప్రజలకు అవగాహన అందించాల్సిన బాధ్యత కూడా కమిటీకి ఉందని తెలిపారు. ప్రజలందరినీ జాగృతం చేస్తూ చైతన్యవంతంగా చేయాలని తెలిపారు. న్యాయవ్యవస్థ ప్రజలందరికీ అందినప్పుడే సమానమైన న్యాయం లభిస్తుందని తెలిపారు. అప్పుడే ప్రజలకు న్యాయం మీద నమ్మకం కలుగుతుందని తెలిపారు. ఈ జాగృతి కమిటీలో 14 మంది సభ్యులు న్యాయవ్యవస్థ పై, చట్టంపై ప్రజలకు చేరువలో ఉండే విధంగా కృషి చేయాలని తెలిపారు. న్యాయ సేవలు సామాన్య ప్రజానీకానికి అందుబాటులో ఉండే విధంగా ఉండాలని, అక్షరాస్యత లోపం ఉన్న గ్రామీణ ప్రాంతాలలో గల వారికి ఈ జాగృతి కమిటీ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కొత్త చట్టాలను పాత చట్టాలను అవగాహన కల్పించాల్సిన అవసరం కూడా ఉంది అని తెలిపారు.



ముఖ్యంగా సమాజంలో పేదరికానికి తప్పక న్యాయ సేవలు అందించే విధంగా ప్రతి ఒక్కరు బాధ్యతతో, సేవా గుణముతో, తమ విధులను నిర్వర్తించాలని వారు తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో చట్టముపై అవగాహన ప్రస్తుతం ఉన్నా కూడా, ఆ అవగాహనను వేగవంతంగా చేయవలసిన బాధ్యత కమిటీపై ఉందని తెలిపారు. అంతేకాకుండా నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (ఎన్ ఏ ఎల్ ఎస్ ఏ) సుప్రీం కోర్ట్ సూచనల మేరకు కమిటీ పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ జాగృతి కమిటీ ద్వారా ఉచితంగా న్యాయాన్ని తప్పక అందజేయాల్సిన అవసరం ఉంది అని వారు మరోసారి గుర్తు చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం వల్లనే గ్రామ ప్రజలు ఎన్నో విధాలుగా మోసానికి గురవుతున్నారని తెలిపారు. ఎవరికి ఏదైనా సమస్య వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 15100 ను జాతీయస్థాయిలో తమకు కావలసిన న్యాయమును, సలహా, సూచనల మేరకు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమములో న్యాయవాదులు బాలసుందరి, బిల్లే రవీంద్ర, ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ, తహసిల్దార్ సురేష్ బాబు, అసిస్టెంట్ పోస్టుమాస్టర్ మణికంఠ,వన్ టౌన్ ఎస్ఐ కేతన్న, పారా లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## కరవు ప్రాంత రైతులకు ఎంత ఇచ్చినా తక్కువే అవుతుంది

**- పోట్లమర్రిలో అన్నదాత సుఖీభవ, మీ సమస్య- మా బాధ్యత కార్యక్రమాలు**
**- తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్**




**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 2:** ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు.. రైతు పడే కష్టం విలువ బాగా తెలుసునని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. బత్తలపల్లి మండలం పోట్లమర్రి గ్రామంలో జరిగిన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వ్యవసాయ, హార్టీకల్చర్, రెవెన్యూ శాఖల అధికారులు, రైతులు, కూటమి నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఈపథకం అమలు చేస్తున్నందుకు ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు వడ్లతో అభిషేకం చేశారు. ఆ తర్వాత పాలాభిషేకం కూడా చేశారు. నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ - మొదటి విడుత కింద 37,903మంది రైతులకు గాను 26 కోట్ల 53 లక్షలు సాయం అందింది. ఈ మెగా చెక్కును శ్రీరామ్, అధికారులతో కలిసి రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ దేశంలో ఏ ప్రాంతంలో వ్యవసాయం అయినా ఒ?క ఎత్తు.. తీవ్ర కరవు బారిన పడిన ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇంకో ఎత్తు అన్నారు. ఇక్కడ పంటల సాగు అంటే ఒక సాహసంగా ఉంటుందన్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా రాక చాలా సార్లు రైతులు నష్టపోయారన్నారు. ఇలా రైతులు నష్టపోయినప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇన్ పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ వంటి వాటి రూపంలో ఆదుకున్నారన్నారు. గత ఐదేళ్లలో రైతులకు ఎలాంటి ప్రోత్సాహకాలు లేక ఇబ్బందులు పడ్డారన్నారు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పథకాన్ని తీసుకొచ్చారన్నారు. ఇప్పటికే తల్లికి వందనం కింద 10వేల కోట్లు ఖర్చు చేశారని.. ఇప్పుడు అన్నదాత సుఖీభవ పథకానికి తొలి విడుతలోనే రూ.2,342.92 కోట్లు రైతులకు ఇస్తున్నారన్నారు. పీఎం కిసాన్ కింద రెండు వేలు.. అన్నదాత సుఖీభవ కింద 5వేలు చొప్పున మొత్తం 7వేల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేశారన్నారు. ఈ డబ్బు ఎంతో కొంత రైతుకు ఉపయోగపడుతుందన్నారు. మిగిలిన రెండు విడుతల్లో కూడా రైతులకు సాయం అందుతుందన్నారు. ఇప్పటికే సబ్సిడీ డ్రిప్పు, స్ప్రింక్లర్లు, గోకులం షెడ్లు, డ్రోన్లు వంటివి అందజేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో రైతులకు మరింత మేలు చేసే విధంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని శ్రీరామ్ అన్నారు..

**మీ సమస్య- మా బాధ్యత కార్యక్రమంలో పాల్గొన్న శ్రీరామ్**

ప్రజా సమస్యల పరిష్కారంకోసం పరిటాల శ్రీరామ్ చేపట్టిన మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమం శనివారం పోట్లమర్రి గ్రామంలో నిర్వహించారు. పలు అంశాలపై గ్రామస్థులు పెద్దఎత్తున తరలివచ్చి తమ సమస్యలు చెప్పుకున్నారు. ప్రతి ఒక్కరితో శ్రీరామ్ ఓపిగ్గా మాట్లాడుతూ అర్జీలు స్వీకరించారు. కొన్ని సమస్యలకు నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. మరికొన్ని సమస్యలకు రాష్ట్ర స్థాయిలో నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందని వారికి స్పష్టత ఇచ్చారు. ముఖ్యంగా హౌస్ మ్యాపింగ్, పింఛన్లు, ఇళ్ల పట్టాలు, రేషన్ కార్డులు వంటి వాటి మీద అర్జీలు వచ్చాయి. స్థానిక నాయకులు ఈ సమస్యలు పరిష్కరించే బాధ్యత తీసుకుంటారని శ్రీరామ్ స్పష్టం చేశారు...

## నితిన్ గడ్కరీకి స్వాగతం పలికిన ఎంపీ కేశినేని శివనాథ్



**అంకుశం న్యూస్ విజయవాడ ఆగస్టు 2:** గన్నవరం విమానాశ్రయంలో కేంద్ర రోడ్లు రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీ కేశినేని శివనాథ్ ఘన స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అలాగే కొండపల్లి బొమ్మను అందించారు. శనివారం మంగళరిగిలోని సీకె కన్వేన్షన్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రంలో జాతీయ రహదారులపై సమీక్ష సమావేశం, జాతీయ రహదారుల శంకుస్థాపన, పలు జాతీయ రహదారుల ప్రారంబోత్సవం,పలు మార్గాలు జాతికి అంకితం చేసే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొనేందుకు నితిన్ గడ్కరీ విచ్చేశారు.

## డెకరేషన్ కళాకారుడు దాదు కు ఘనంగా నివాళులు!



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 2:** ధర్మవరం లో డెకరేషన్ కళాకారుడు డెకరేషన్ దాదు ప్రథమ వర్ధంతి సందర్భంగా శనివారం అయనకు పలువురు మిత్ర బృందం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గొట్లూరు అనాథ ఆశ్రమం లో ఆహార పాకెట్లు వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎస్. ఇర్షాద్, సి. మురుగన్ తిలక్, బబ్లు, రవి, గంగాధర్, విష్ణు హరి సునీల్, జగదీశ్, పురుషోత్తం నరేష్ కార్తీక్ రాంబాని తదితరులు పాల్గొన్నారు.

# పేకాట పేటగా మారిన రామవరం-ఎమ్మెల్యే తమ్ముడి స్థలంలో గేమ్ షురూ!

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 02:** అనపర్తి నియోజకవర్గం అనపర్తి మండలం పరిధిలో ఇటీవల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన ఘటన రామవరం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక శాసనసభ్యుడి స్వగ్రామమైన రామవరంలో, ఆయన సోదరుడు గోపాలకృష్ణరెడ్డి యాజమాన్యంలో ఉన్న స్థలంలో పేకాట క్లబ్ నడుస్తుండగా, టాస్క్‌ఫోర్స్ పోలీసులు భారీ రైడ్ నిర్వహించి 27 మందిని అరెస్ట్ చేశారు. ఈ క్లబ్‌కి శాసనసభ్యుడి అనుచరుల ప్రమేయం కూడా ఉంది. పోలీసుల రైడ్ సమయంలో కార్లు, బైకులు, పెద్ద మొత్తంలో నగదు, కాయిన్స్(క్యాసినో తరహా కాయిన్స్) స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయంలో స్థానిక శాసనసభ్యుడిని పలు మార్లు ప్రశ్నించినా ఇప్పటివరకు ఆయన నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఆ విషయంలో ఆధారాలతో పాటు ప్రశ్నించినా, ప్రతిస్పందించాల్సిన శాసనసభ్యుడు మౌనం వీడకపోవడం గమనార్హం. స్పందించే ధైర్యం లేక తన అనుచరులతో ఆ విషయాన్ని డైవర్ట్ చెయ్యాలని ప్రయత్నం చేస్తున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రామవరం, కుతుకులూరు, పొలమూరు వంటి గ్రామాల్లోనూ పేకాట క్లబ్‌లపై పోలీసులు దాడులు నిర్వహించారు.ఇక, ఈ అక్రమ కార్యకలాపాల ద్వారా వచ్చిన ముడుపుల్లో సింహభాగం పట్టపురాణి సంపద లక్ష్మీకి ప్రతిరోజూ రూ.2 లక్షలు అందుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు కేవలం పేకాట ద్వారానే శాసనసభ్యుడికి రూ.8 కోట్లు పైగా ముడుపులు అందాయి. ఈ పేకాట క్లబ్ కేవలం సామాన్య పేకాట స్థాయి కాకుండా, గోవా తరహాలో కాయిన్స్ ద్వారా క్యాసినో మాదిరిగా నడుస్తోంది. ఒక్క కాయిన్ విలువ రూ.500 నుండి రూ.5000 వరకు ఉండగా, భారీ మొత్తంలో నగదు లావాదేవీలు జరిగాయి. కానీ పోలీసులు స్వాధీనం చేసుకున్న మొత్తం కేవలం రూ.80,000 మాత్రమే. అంతేకాక, ఈ అక్రమ సంపాదనని లెక్కించటానికి సంపద లక్ష్మీ గారు ఇద్దరు క్యాషియర్లని కూడా నియమించుకున్నారు. ఈ పేకాట క్లబ్ ప్రాంగణానికి సమీపంలో హైస్కూల్ ఉంది.ఆ హై స్కూల్ కి శాసనసభ్యుడి తండ్రి పేరు ఉంది.యువతను తప్పుదారికి దింపే ఈ అసాంఘిక కార్యకలాపాలపై శాసనసభ్యుడు స్పందించకపోవడం విడ్డూరం. గోకులం పథకంలో నిర్మించాల్సిన షెడ్ ను నువ్వు గెస్ట్ హౌస్ గా నిర్మించుకోవాలని చూసావు. కానీ ఉద్యోగులు తమ ఉద్యోగాలు ఊడిపోతాయి అన్న భయంతో వాటిని అడ్డుకున్నారు.ఎవరి ఉద్యోగాలు




పోతే నీకు ఎందుకు, నీకు మాత్రం డబ్బులు అందాయా లేదా అన్నదే ముఖ్యం. ఇలాంటి అక్రమాలు, అవినీతిమయ కార్యకలాపాలు ఎన్ని చేసినా వాటన్నింటికీ ఆధారాలతో సహా ప్రజల ముందు ఉంచుతూ, ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు నివేదించడం జరుగుతుంది. త్వరలోనే నీ అసలు రూపాన్ని ప్రజల ముందు నిలుపుతాం.

# పేరూరు డ్యాంకి నీరు అందించడమే లక్ష్యం





- రాప్తాడుకు నీరు ఇచ్చి సస్యశ్యామలం చేసిన దేవుడు చంద్రబాబు
- అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- 52వేల రైతుకుటుంబాలకు, 36కోట్లు సాయం
- కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, ఇతర అధికారులు

**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 2:** ఒక రైతు బిడ్డగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో రైతాంగాన్ని ఆదుకుంటున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గం, కనగానపల్లి మండలకేంద్రంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ 2025-2026 కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, ధర్మవరం ఆర్డీఓ మహేష్, ఇతర రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని 6మండలాలకు చెందిన 52వేల రైతుకుటుంబాలకు, 37కోట్లు మెగా చెక్కును ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా రైతులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ సూపర్ సిక్స్ హామీలు నెరవేరుస్తున్నారన్నారు. ఇందులో అత్యంత కీలకమైన అన్నదాత సుఖీభవ మొదటి విడత కింద రైతులకు 7వేల రూపాయలు అందించారన్నారు. రెండవ విడుత 7వేలు, 3వ విడుత 6వేలు రైతులకు అందుతుందన్నారు. ఇంకా కొంత మందికి ఈ పథకం రాకపోతే.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. కొన్ని సాంకేతిక కారణాలతో జరిగి ఉంటుందని దీనిని కూడా త్వరలో పరిష్కరిస్తామన్నారు. 2014కు ముందు రాప్తాడు నియోజకవర్గం ఒక ఏడారిని తలపించే విధంగా ఉండేదన్నారు. ఇక్కడ నీరు లేక పంటలు పండక ఇతర రాష్ట్రాలకు వలసలు పోయేవారన్నారు. కానీ హంద్రీనీవా నీరు అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన దేవుడు చంద్రబాబు అన్నారు. కానీ హంద్రీనీవా ప్రాజెక్టు వలన రామగిరి ప్రాంతానికి పెద్దగా ఉపయోగం లేదని.. అందుకే పేరూరు జలాశయానికి నీరందించేందుకు గత టీడీపీ ప్రభుత్వంలో 803కోట్ల అంచనాలతో, 565కోట్లకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారన్నారు. అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, మాపై నమ్మకంతో 2016లో రైతులు భూములు ఇచ్చారన్నారు. కానీ నేటికీ చాలా మంది రైతులకు పరిహారం ఇవ్వలేదన్నారు. ఎన్నికల ముందు నేటి ధరల ప్రకారం పరిహారం ఇస్తామని చెప్పామని.. అది కూడా త్వరగా అమలయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈసారి మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలకతీతంగా డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందజేస్తున్నట్టు చెప్పారు. డ్రిప్ సబ్సిడీతో ఒకసారి మంజూరైతే 7సంవత్సరాల వరకు మళ్లీ తీసుకునే అవకాశం ఉండదని.. ఆ పరిమితి 3లేక 4సంవత్సరాలకు తగ్గించాలని కోరారు. ఎన్ఆర్ఈజీఎస్ ప్లాంటేషన్ అదనంగా ఇంకో 2వేల ఎకరాలకు అనుమతి ఇవ్వాలన్నారు. గోకులం షెడ్లు మరో 2వందలు మంజూరు చేయాలని, రీసర్వేలో జాయింట్ ఎల్.పి.ఎం సమస్యలతో పథకాలు వర్తించక చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. చంద్రబాబు చిత్రపటానికి నవ ధాన్యాలతో అభిషేకం.. గోరు చిక్కుడు పరిశ్రమ స్థలం పరిశీలన రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తున్న నేపథ్యంలో కనగానపల్లిలో ఒక రైతు



ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞత తెలియజేస్తూ ఒక వినూత్న కార్యక్రమం చేపట్టారు. తన అరటి తోటలో చంద్రబాబు చిత్రపటానికి నవధాన్యాలతో అభిషేకం చేసి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమం అనంతరం కలెక్టర్, ఆర్డీఓలతో కలిసి దాదులూరు సమీపంలో గత టీడీపీ ప్రభుత్వంలో చేపట్టిన గోరు చిక్కుడు పరిశ్రమ భవనాల్ని పరిశీలించారు. మార్క్ ఫెడ్ వారి ఆధ్వర్యంలో 5కోట్ల నిధులతో గత టీడీపీ ప్రభుత్వంలో నిర్మాణం చేపట్టగా.. ఇంకా అవి అసంపూర్తిగా ఉన్నాయని ఎమ్మెల్యే సునీత కలెక్టర్ కు వివరించారు. దీనిని వ్యవసాయ, మార్కెటింగ్ లేక ఇతర అవసరాలకు ఉపయోగపడే విధంగా చూడాలని ఆమె కలెక్టర్ ను కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు...

## పోలీస్ జాబ్ కొట్టిన రజక బిడ్డ



**అంకుశం న్యూస్ ధర్మవరం,ఆగస్ట్ 2025 :** ధర్మవరం పట్టణం కేశవ నగర్ కు చెందిన కాంతమ్మ చంద్రశేఖర్ కుమారుడు భరత్ నిన్న విడుదల చేసిన కానిస్టేబుల్ ఫలితాలలో అర్హత సాధించాడు. భరత్ తల్లిదండ్రులు తన కులవృత్తిని నమ్ముకొని కుటుంబాన్ని పోషించుకుంటూ భరత్ ని ఉన్నత ప్రయోజకుడుగా చేయాలని ఎంతో ఆశపడ్డారు. వారి ఆశలు నెరవేరుస్తూ కష్టపడి పోలీస్ ఉద్యోగం సంపాదించినందుకు ఆ కుటుంబం ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. చిన్నతనం నుంచి కష్టపడే తత్వం ఉన్న భరత్ పోలీస్ ఉద్యోగ సంపాదించి తన తోటి స్నేహితులకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా భరత్ ని కుటుంబ సభ్యులతో కొండమీదరాయుడు, బండారు సత్యనారాయణ, శివశంకర్, పామిశెట్టి రమేష్ తదితరులు అభినందించారు.

# అనంతలో ఆగస్టు 12 13న సిపిఐ జిల్లా మహాసభలు




**- సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్**

**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 2 :** అనంతపురం జిల్లాలో సిపిఐ పార్టీ బలోపేతానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారు ఈనెల 12 13 వ తేదీలలో అనంతపురం సిపిఐ జిల్లా మహాసభలు నిర్వహించడం జరుగుతుందని సిపిఐ అనంతపురం జిల్లా కార్యదర్శి జాఫర్ తెలిపారు. ఆగస్టు 12 13 తేదీలలో సిపిఐ అనంతపురం జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని అనంతపురం నగరంలో సిపిఐ జిల్లా కార్యాలయం నందు మహాసభల గోడపత్రికలు విడుదల చేయడం జరిగింది.. సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి మల్లికార్జున గారు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజారెడ్డి నగర కార్యదర్శి శ్రీరాములు జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య కత్తి నారాయణస్వామి రాజేష్ గౌడ్ సంతోష్ కుమార్ పద్మావతి పెద్దయ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయిస్వామి ఇన్సాఫ్ నాయకులు అల్లిపిర తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ రైతుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమం లో వచ్చి పాల్గొన్నమంత్రి సుభాష్





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 02:** కృష్ణ జిల్లా పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్, ద్వారా సంవత్సరానికి ఒక కుటుంబానికి 20 వేలు చొప్పున ఆర్థిక సాయం అందించడం ఉంది. 20 వేలల్లో కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి 14000, కేంద్రం నుంచి 6000 ఇస్తుంది.20000 మూడు విడుతలలో రైతులు ఖాతాలో ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా దర్శి లో విడుదల చేయడం జరిగింది కార్యక్రమాన్ని కంకిపాడులో రైతుల ఖాతాల్లో జమ చేసే బహిష్కృత కార్యక్రమానికి వచ్చి ప్రారంబించిన ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రివర్యులు కృష్ణా జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు సుభాష్, ఎమ్మెల్యే బోడె ప్రసాద్, తూర్పు ఎమ్మెల్యే విజయవాడ గద్దె రామ్మోహన్ రావు, ఆర్డిఓ హెల శానన్, ఉయ్యూరు మున్సిపల్ చైర్మన్ పలమనేని సత్యనారాయణ నాని, కంకిపాడు ఏఎంసీ చైర్మన్ అన్ని.ధనరామ కోటేశ్వరరావు, ఉయ్యూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కొండ ప్రవీణ్ కుమార్, కంకిపాడు ఎంపీపీ నేరుసు రాజ్యలక్ష్మి,టిడిపి జిల్లా స్పోక్ పర్సన్ గోలి వసంత కుమార్, కంకిపాడు సర్పంచ్ బాకీ. రమణ,అధికారులు ,రైతులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అన్నదాతలకు డబుల్ సంక్షేమం

**మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరాయితీ గౌస్ మోద్దీన్**



సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరో హామీని నెరవేర్చారని అనంతపురం జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరాయితీ గౌస్ మోద్దీన్ హర్షం వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లా దర్శి మండలం ఈస్ట్ వీరాయపాలెం గ్రామం నుంచి శనివారం అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం 2025 - 26 మొదటి విడత ప్రారంభోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొని రైతన్నల ఖాతాలకు ఆర్థిక సహాయాన్ని జమ చేయడం జరిగిందన్నారు. దీంతో అన్నదాతకు డబుల్ సంక్షేమం.. రెట్టింపు సంతోషం లభించిందని గౌస్ మోద్దీన్ తెలిపారు. రాష్ట్రంలోని 46.86 లక్షల మంది రైతులకు వారి ఖాతాలలో రూ.3,174.43 కోట్లను అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద జమ చేశారన్నారు. అనంతపురం జిల్లాలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద 2,75,642 మంది రైతులకు రూ.192.95 కోట్ల లబ్ధి కలిగిందన్నారు. అర్హులైన రైతుకు ప్రతి ఏటా 20 వేల ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పి.. ఈరోజు మొదటి విడతలో 7,000 రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేయడం చేశారన్నారు. అన్నదాతల కుటుంబాల్లో ఆనందం నింపడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని చెప్పి ఇచ్చిన మాటను నెరవేర్చడంతో సంతోషం వ్యక్తం చేస్తూ సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేష్, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు లకు రాష్ట్ర రైతన్నల తరుపున గౌస్ మోద్దీన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## 219 గంజాయి చాక్లెట్లు పట్టివేత... ఒకరి అరెస్టు

**ఈ తనిఖీలలో పాల్గొన్న అనంతపురం త్రీటౌన్ పోలీసులు, ఈగల్ సెల్, జీఆర్పీ మరియు రైల్వే పోలీసులు**



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం ఆగస్టు 2 :** అనంతపురం జిల్లా పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నారు ఒరిస్సా నుండి బెంగళూరుకి అక్రమంగా తరలిస్తున్న 219 గంజాయి చాక్లెట్లు పట్టుకున్నారుజిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు అనంతపురం జిల్లాలో ప్రత్యేక గంజాయి చెకింగ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఈగల్ సెల్, అనంతపురం 3 టౌన్ పోలీస్, GRP (Government Railway Police), మరియు రైల్వే పోలీస్ బృందాలు సంయుక్తంగా పాల్గొన్నాయి.ఈ తనిఖీలు అనంతపురం నుండి ధర్మవరం వెళ్ళే 18463 నెంబర్ ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైలు (ఆరంభ సమయం ఉదయం 6:20 గంటలకి) లో చేపట్టారు. తనిఖీల సందర్భంగా ఒడిషాకు చెందిన సాల్మన్ అనే ప్రయాణికుడి వద్ద గంజాయి పదార్థం కలిగిన 219 చాక్లెట్లు పట్టుకున్నారు.పట్టుబడిన వ్యక్తి మరియు గంజాయి పదార్థం కలిగిన చాక్లెట్లు రైల్వే పోలీసులకు అప్పగించబడినవి. ప్రస్తుతం రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి మరింత దర్యాప్తు జరుపుతున్నారు.గంజాయి వంటివి మానసిక ఆరోగ్యానికి హానికరమైనవిగా ఉండటంతో, వాటి వినియోగాన్ని, రవాణాను నిరోధించేందుకు ఈగిల్ సెల్ నిరంతరం చర్యలు తీసుకుంటోంది. ప్రజలు కూడా ఇలాంటి నేరాలను గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగలరు.